# పేరు మరచిన ఈగ

ఒక ఈగ పాపం తన పేరు మర్చిపోయింది. అప్పుడు అది పేదరాశి పెద్దమ్మ దగ్గరికి వెళ్ళి "పెద్దమ్మా, పెద్దమ్మా నా పేరు చెప్పు" అని అడిగింది. ఆమె నాకు తెలియదు నా కొడుకును అడుగు అంది. అతను నాకు తెలీదు, నా చేతి గొడ్డలిని అడుగు అన్నాడు.

గొడ్డలి ఏమో నేను నరికే చెట్టుని అడుగు అంది. ఆ చెట్టు ఏమో తన పైన వాలి ఉన్న పక్షులని అడుగు అంది. పక్షులేమో మమ్మల్ని పట్టుకెళ్ళే పల్లెవాళ్ళను అడుగు అన్నాయి.

ఆ పల్లెవాళ్ళు, చేపలు వండే వంటలక్కని అడుగమన్నారు. వంటలక్క భోజనము చేసే రాజుని అడగమంది. రాజు , నేనెక్కే గుఱ్ఱాన్ని అడుగు అన్నాడు.

గుఱ్ఱమేమో "ఈ..ఈ..ఈ.. " అంది. అప్పుడు తన పేరు ఈగ అని గుర్తుకు వచ్చి సంతోషించి ఇంటికి పోయింది అన్న మాట.

అదీ పిల్లలూ , మన పేరు మర్చిపోయిన ఈగ కథ

Keywords: Matimarupu Eega Katha, Neeti Kathalu, Pillala Neeti Kathalu, Baalala Neethi Kathalu, Eega

Vamsi M Maganti
www.maganti.org
contact@maganti.org



PDF created with pdfFactory trial version www.pdffactory.com